

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు 8


# ఉపకార వేతనం.. చదువుకు సహకారం

## ఎస్సీ విద్యార్థులకు అవకాశం



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాలు వరంగా మారనున్నాయి. చదువుకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేస్తాయి. 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్ ఉపకారవేతనాలు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. విద్యార్థులు అంతర్జాలంలో దరఖాస్తులు చేసుకునేందుకు వీలు కల్పించింది. ఇందుకు అధికారులు, ఎస్సీ వసతిగృహాల వార్డెన్లు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఐదు నుంచి ఎనిమిదో తరగతి చదువుతున్నబాలికలకు ఏడాదికి రూ.1500, బాలురకు రూ.1000 చొప్పున ప్రీమెట్రిక్ ఉపకా రవేతనాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. ఒకసారి మంజూ రైతే పదో తరగతి వరకు వస్తాయి.

**నెలాఖరు వరకు గడువు**


ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలో 5 నుంచి 8 వరకు, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు డిసెంబరు 31వ తేదీలో http:telangana.epass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలి. దీనిని సద్వినియోగం చేసుకుంటే చదువుకు కావల్సిన సామగ్రి పొందేందుకు వీలుంది.

**వార్షికాదాయం ఎంత ఉండాలంటే..**

విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50 లక్షల్లోపు ఉండాలి. ఆదాయం, కులం, ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, బ్యాంకు, లేదా పోస్టాఫీసు ఖాతా పుస్తకం, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను జత చేయాల్సి ఉంటుంది. డేస్కాలర్‌కు(9, 10 తరగతులకు మాత్రమే) ఏడాదికి రూ.3,500 ఇస్తారు. వసతిగృహాల విద్యార్థులకు రూ.7 వేల చొప్పున వసతి రూపంలో లభిస్తాయి. రెండేళ్ల వరకు ఉపకార వేతనం అందిస్తారు. కేవైసీ చేసుకుంటేనే ఉపకార వేతనాలు బ్యాంకులో జమవుతాయి. (మిగతా వార్త 2వ పేజీలో)

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో తొలి విడతలో

# అధికార కాంగ్రెస్‌దే పైచేయి




**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. తొలి విడతలో అత్యధికంగా 92. 88 శాతం పోలింగ్ యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగింది. నల్గొండ జిల్లాలో 90.53%శాతం పోలింగ్ నమోదయింది. నల్గొండజిల్లాలో 318గ్రామ పంచాయతీలకు గాను 34 కాంగ్రెస్ గెలుపొందగా పది టీఆర్ఎస్, ఇతరులు అరు స్థానాల్లో గెలుపొందారు అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 153 గ్రామపంచాయతీలో 20 కాంగ్రెస్, ఐదు టిఆర్ఎస్, ఒకటి బిజెపి, ముగ్గురు ఇతరులు గెలుపొందారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 159 గ్రామపంచాయతీలకు గాను 27 కాంగ్రెస్ గెలుపొందగా పది స్థానాల్లో టిఆర్ఎస్, ఒక స్థానంలో ఇతరులు గెలుపొందారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచులను గెలుచుకొగ టిఆర్ఎస్ అభ్యర్థులు స్వల్పంగా గెలుపొందారు. తొలి విడతలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ సర్పంచులతో పాటు వార్డు మెంబర్లను గెలుచుకున్నారు. నల్గొండ జిల్లాలో బిజెపి ఖాతా తెరవకపోయినా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక్క సర్పంచ్ ను చేజెక్కించుకున్నారు. ఏదేమైనప్పటికీ కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థులుగా అత్యధిక స్థానాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా . (మిగతా వార్త 2వ పేజీలో)

## అభివృద్ధి కోసం అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలో భాగంగా మండలంలోని మగ్గంపల్లి, బీబీనగర్,చిన్న రావులపల్లి,రహీంఖన్ గూడా,రాఘవపురం వెంకిర్యాల, మక్తనంతారం, నెమరుగములు, కొండమడుగు తోపాటు పలు గ్రామాలలో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల మద్దతు కోరుతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలలోపు పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసిందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటే ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందంజలో ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,మెట్టు మోహన్ రెడ్డి,సర్పంచ్ అభ్యర్థులు సుర్వి వేణు గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,శెట్టి రాములు యాదవ్, సిద్ధగోని శ్రీకాంత్,తాళ్ల బాలమణి శ్రీనివాస్ గౌడ్,ఎర్రబోతు కృష్ణ, గాయపాక నవనీత భాస్కర్ తో,పాటు వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ,కార్యకర్తలు పాల్గొన్నారు.


సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలో
దేవరకొండ, దేవరకొండ రూరల్,
డిండి , వేములపల్లి,
మాడ్గులపల్లి, తిప్పర్తి
సూర్యాపేట జిల్లాలో
మోతే, కోదాడ రూరల్ డేట్‌లైన్లకు
విలేకర్లుగా పనిచేయుటకు ఆసక్తి
ఉన్నవారు ఈక్రింది ఫోన్ నంబర్‌కు
సంప్రదించగలరు

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

## మండలంలో మొత్తం 91.03 శాతం పోలింగ్ నమోదు

**తిరుమలగిరి మేజర్ న్యూస్:**తిరుమలగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. 16 గ్రామ పంచాయతీలకు 3 గ్రామ పంచాయతీలు సర్పంచ్లు ఏకగ్రీవంగా కాగా, మొండి చింత తండాలో గ్రామంలో సర్పంచులు ఏకగ్రీవం కాగా, వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించారు. మండలంలోని మొత్తంగా 13 గ్రామ పంచాయతీలకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ శాతం 91.03 తో భారీగా నమోదయింది. మొత్తం ఓటర్ల సంఖ్య 15979 ఓటర్లు ఉండగా 14,546 మంది ఓటర్లు తమ ఓటు హక్కును



వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా నాగారం సి ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

## మరొకసారి అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :**



తనను మరోసారి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ధర్మారెడ్డిపల్లి గ్రామం బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి, సలోని గూడెం గ్రామంలో వార్డు అభ్యర్థులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఒకసారి గ్రామ సర్పంచ్ గా సేవలు అందించాలని,పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. మరొకసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని, గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ జంగారెడ్డి , సుర్వి కాటమరాజు,కల్లం జంగారెడ్డి, కొండల్ రెడ్డి,పడమటి బుచ్చిరెడ్డి, మేకల బాల్ రెడ్డి ,బాణాల సత్తిరెడ్డి ,కాటేపల్లి బుచ్చయ్య గౌడ్,మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిత్యం శ్రమించడమే నా లక్ష్యం ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్

**భూదాన్ పోచంపల్లి,మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెహర్‌నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్ గ్రామాభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా చేసుకున్నానని తెలిపారు. ప్రజలు ఉంగరం గుర్తుకు ఆశీర్వాదంగా ఓటు వేసి తనపై నమ్మకాన్ని ఉంచితే, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మెహర్‌నగర్ గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆకుల శ్రీలత వివరించారు. అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతం, శుభ్రత, స్వచ్ఛమైన మంచినీటి సదుపాయాలు, విద్య, వైద్య రంగాల పురోగతి వంటి అంశాల్లో గ్రామం ముందంజలో ఉండేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మంచి పరిపాలనతో గ్రామ అభివృద్ధికి నిత్యం శ్రమించడమే తన లక్ష్యమని తెలిపారు.

## దుబ్బకాల్వ సర్పంచ్‌గా కొండ శ్రీను ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు మండలం దుబ్బకాల్వ గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కొండ శ్రీను తన సమీప ప్రత్యర్థి కొండ మల్లేష్ పై 59 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. భారీ మెజారిటీతో ప్రత్యర్థను వెనక్కి నెట్టి సర్పంచ్ పదవి దక్కించుకున్న ఆయనకు గ్రామ ప్రజలు భారీగా మద్దతు తెలిపారు.ఫలితాలు వెలువడిన వెంటనే దుబ్బకాల్వలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బారి ఎత్తున బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో సంబరాలు చేసుకున్నారు.ఆయన పార్టీ శ్రేణులు, అనుచరులు పూలమాలలతో స్వాగతం పలుకుతూ, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. దుబ్బకాల్వ అభివృద్ధికే నా ప్రథమ ప్రాధాన్యత అని హామీ ఇచ్చారు. తాగునీరు, రహదారులు, శానిటేషన్, వెలుగు, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రతి రంగంలో కృషి చేస్తానన్నారు.

## దేశ్‌ముఖి గ్రామ అభివృద్ధే ధ్యేయం

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ః గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దేశ్‌ముఖి గ్రామ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న జక్కుల దశరథ యాదవ్ గ్రామ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, ప్రజాసేవే తన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానన్నారు. దేశ్‌ముఖి గ్రామ ప్రజలు తనను విజయవంతంగా ఎన్నుకుంటే గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, ప్రతి ఇంటికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, ప్రతి వీధికి వీధిదీపాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా ప్రత్యేక చొరవ చూపిస్తానన్నారు. పేద విద్యార్థులకు ఫీజుల భారం తగ్గించేలా చర్యలు తీసుకుంటానని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం సపకారం అందిస్తానని చెప్పారు. మహిళలు, పురుషులకు కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం, విస్తృతంగా చెట్ల నాటకం చేపడతామని చెప్పారు. దేశ్ ముఖి బడి, దేవా లయాలు, లైబ్రరీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, గ్రామానికి ప్రత్యేక వైద్యశాల ప్రతిపాదనతో పాటు శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే గ్రామ ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే విధంగాచర్యలు తీసుకుంటామని జక్కుల దశరథ యాదవ్ వెల్లడించారు. మీలో ఒకడిగా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ, తనను ఆశీర్వదించి ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు.

## ఉపకార వేతనం..చదువుకు సహకారం

(మొదటి పేజీ తరువాయి)

**సద్వినియోగం చేసుకోవాలి:**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలను ఎస్సీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. ఇందుకోసం వార్డెన్లతో ముమ్మరంగా ప్రచారం చేయిస్తున్నాం. ఎంత మంది దరఖాస్తు చేసుకున్నా అందరికీ మంజూరయ్యే అవకాశం ఉందని సాంఘిక సంక్షేమ అధికారులు చెబుతున్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో తొలి విడతలో అధికార కాంగ్రెస్ దే పైచేయి

(మొదటి పేజీ తరువాయి)

గెలుపొందారు. అదేవిధంగా వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంటకే ముగియడంతో ఓటర్లు పెద్ద ఎత్తున బాలు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎందుకు గాను జిల్లా పోలీస్ యంత్రాంగం పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఏదేమైనప్పటికీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇంకా పోలింగ్ ఫలితాలు పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది.

## సోలిపురం సర్పంచ్‌గా నకరికంటి మురళీ కృష్ణ గౌడ్ ఎన్నిక



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలంలోని సోలిపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నకరికంటి మురళీ కృష్ణ గౌడ్ గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప అభ్యర్థిపై ఘనవిజయం సాధించారు. గ్రామ ప్రజల నుండి లభించిన విశ్వాసంతో ప్రత్యర్థులపై ఆధిక్యంలో నిలిచి సర్పంచ్ పగ్గాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహలతో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.మురళీ కృష్ణ గౌడ్ పార్టీ శ్రేణులు,అనుచరులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలుకుతూ విజయోత్సవాలునిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సోలిపురం అభివృద్ధికే నేను కట్టుబడి ఉన్నాననీ హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరేలా పారదర్శకంగా పనిచేస్తానన్నారు. తాగునీరు, రహదారులు, శానిటేషన్, యువతకు అవకాశాలు తీసుకొస్తాను అని తెలిపారు.గ్రామస్తులు కూడా మురళీ కృష్ణ గౌడ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో సోలిపురం ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ః** స్థానిక ఎన్నికలలో తనను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేస్తామనిగౌస్ కొండ గ్రామకాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునుకుంట్ల నరేష్ అన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను విన్న అభ్యర్థి, సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు అభ్యర్థి కాసుల సంతోష గోవర్ధన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొని ఇంటింటి ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు

# పసునూరి యుగేందర్ రెడ్డిని గెలిపించాలి

**కొండమల్లేపల్లి,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి యాగ్ అండ్ డైనమిక్ లీడర్ పసునూరి యుగేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు నినాదాలు చేశారు. గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పసునూరి యుగేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. పసునూరి యుగేంధర్ రెడ్డి గత సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చూసినప్పటికీ ఏ ఒక్క క్షణం కూడా వెనకకు తగ్గకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవే తన లక్ష్యంగా ముందుకు సాగుతూ అన్ని విధాల ప్రజలకు అండదండగా ఉంటూ ప్రస్తుతం జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తూ తనకు ఎన్నికల్లో కేటాయించిన టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను మరోసారి అభ్యర్థిస్తూ ప్రజల మధ్యనే తన ఎన్నికలను తేల్చుకుంటామంటూ మరోసారి ప్రజల వద్దకు ప్రచారం ముమ్మరం చేశారు. కొండమల్లేపల్లి అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని రూపాయి కూడా సంపాదించుకోవాలని తనకు లక్ష్యం లేదని అభివృద్ధి చేసే వ్యక్తికే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్లకు చెందవలసిన డబ్బులను కూడా దిగమింగే కిరాత్మకకు వ్యక్తులకు ఓటు వేస్తే గ్రామం



అభివృద్ధి చెందని, పనికిమాలినవు వ్యక్తులను పక్కకు పెట్టి అభివృద్ధి చేస్తారు అనుకున్న అభ్యర్థులకే అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని అప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రచార కార్యక్రమంలో యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పసునూరి యుగంధర్ రెడ్డి టీం తో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్ కు పోటీ చేసిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పని రెబల్స్ బెడద



**మోత్కూర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరుతో రెబల్ బెడద తప్పలేదు. సమన్వయ లోపంతో పొడిచేడు, సదర్శపురం, దత్తప్ప గూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా పలువురు పోటీ చేస్తున్నారు. పొడిచేడు గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ నుంచి జిట్ట సైదులు పోటీ చేస్తుండగా సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ చౌదరి వర్గం నుంచి జిట్టా లక్ష్మయ్య పోటీ చేస్తున్నారు. సదర్శపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రకటించిన అభ్యర్థి వర్రె హరిప్రసాద్ పోటీ చేస్తుండగా, మునుకుంట్ల నీలకంఠం కూడా బరిలో ఉన్నారు. బిజెపి,బీఆర్ఎస్ వారితో ఒప్పందాలు చేసుకున్నారని ఒకరినొకరు ఆరోపణలు చేసుకున్నారు. వీళ్ళ తగాదా ఎమ్మెల్యే వద్దకు రాగా వారికి నచ్చ చెప్పినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్కడనుండి ఎమ్మెల్యే వెళ్ళిపోవడంతో ఏమి పరిష్కరించకుండ వెళ్లిపోయారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.మేము గెలిపించి చూపిస్తాంఅని ఎవరి దీమా వారు వ్యక్తం చేశారు.ఓటింగ్ సమయానికి బుజ్జగింపు ఏ మేరకు ఉంటుందో వేచిచూడాల్సి ఉంది.బిఆర్ఎస్‌పార్టీలోకూడా తప్పడం లేదు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



చిట్యాల, మేజర్ న్యూస్ః చిట్యాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ మొత్తం 91.93 శాతంగా నమోదయింది. మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు గాను 35,735 మంది ఓటర్లు ఉండగా అందులో 32,852 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 16,392 మంది పురుష ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళ ఓటర్లు 16,460 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో అత్యధికంగా ఏపూర్ గ్రామంలో 95. 75% పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా నేరడ గ్రామంలో 84.16% పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై ఒంటిగంట వరకు కొనసాగింది. మండలంలోని వట్టిమర్తి పోలింగ్ స్టేషన్ ను రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి,జిల్లా జాయింట్ కలెక్టర్,ఆర్డీవోలు హాజరై ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న మండలి చైర్మన్ గుత్తా



**చిట్యాల,మేజర్ న్యూస్ః** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గురువారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ఓటర్లు ఆలోచించి స్థానికంగానే ఉండి గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వాటిని పరిష్కరించేందుకు కృషి చేసే వ్యక్తులను ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకొవాలని సూచించారు. ఆయనతోపాటు ఆయన సతీమణి అరుంధతి, సోదరుడు మాజీ నార్మ్కక్స్ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, తెలంగాణ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కిషన్ నాయక్



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలం ప్రశాంతపూరి తండా బిఆంఎస్ పార్టీ అభ్యర్థి కేతావత్ . కిషన్ నాయక్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇంటింటికి వెళ్తూ ఓటర్లను కలిసి ఓటు వేయాలని కోరారు. గోవర్ధన్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## సాదువెల్లి సర్పంచ్‌గా సుంకే ప్రసాద్ విజయం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుంకే ప్రసాద్ విజయం సాధించారు ఆయన తన ప్రత్యర్థి పై 168 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణా సంచా కాల్చి, సీట్లు పంపిణీ చేశారు. సర్పంచిగా గెలుపొందిన సుంకే ప్రసాద్ తో కలిసి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## నేరడ సర్పంచ్ గా మిరియాల వెంకటేశం



**చిట్యాల, మేజర్ న్యూస్ః** చిట్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నేరడ గ్రామ సర్పంచిగా సీపీఎం, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మిర్యాల వెంకటేశం సమీప ప్రత్యర్థి వీరమల్ల అరుణ్ కుమార్ పై 301 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దీంతో సర్పంచ్ అనుచరులు గ్రామంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మిర్యాల వెంకటేశం మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన సిపిఎం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామ ఉపసర్పంచ్ మిర్యాల మహేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## లింగంపల్లి ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ..



**నూతనకల్,మేజర్ న్యూస్ః**మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రక్రియ లెక్కింపును జిల్లా ఎస్పీ నరసింహ గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని గ్రామంలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం కోసం పౌరుల సామ రస్యం,సమన్వయం ముఖ్యమని తెలిపారు. చట్టబద్ధంగా జరిగిన ఎన్నికల ఫలితాలను ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరారు.ఎవ్వరూ ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు.ముఖ్యంగా యువకులు కేసుల్లో చిక్కుకొని తమ బంగారు భవిష్యత్తుని ఆగం చేసుకోవద్దు అని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి,సీఐ నరసింహారావు, ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

## బసంతపురం, కాల్వపల్లి,సర్పంచ్ లుమెండు రత్నమాల, ఇంజ లక్ష్మి ఘన విజయం





**రాజపేట,మేజర్ న్యూస్:**మండలంలోని బసవతాపురం, కాల్వపల్లి గ్రామాల సర్పంచ్ లుగా గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికల్లో మెండు రత్నమాల88 ఓట్లు,ఇంజలక్ష్మి107 ఓట్ల మెజార్టీతో తమ సమీప ప్రత్యర్థిల పై ఘన విజయాన్ని సాధించారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిన తర్వాత వెలువడిన ఫలితాల్లో ప్రత్యర్థలపై ఆధిక్యంలో నిలిచి సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో, బ్యాండు మేళలతోసంబరాలు చేసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు ఆశీర్వదించి గెలిపించుకున్నందుకు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మండంలో 10 గ్రామపంచాయతీ స్థానాలతో పాటుగా, అన్ని వార్డు సభ్యుల స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మోత్కూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల అభివృద్ధి కి పాటు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, కొత్త పథకాలను కూడా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు.. ఎన్నికలలో పోటీకి అవకాశం రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి మళ్లీ ఏ అవకాశం వచ్చినా ముందు వరుసలో ఉంటాంన్నారు. తాను ప్రకటించిన అభ్యర్థులే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీలో ఉంటారని తెలిపారు. పొడిచేడు, సదర్శపురం తదితర గ్రామాలలో రెబల్ అభ్యర్థులను సమన్వయం చేసి పోటీలో నుంచి తప్పుకునేవిధంగా చూడాలన్నారు. అనంతరం అభ్యర్థులను ప్రకటించారు. దత్తప్పగూడెం సర్పంచ్ అభ్యర్థిగా గుండు యాదగిరి, పాలడుగు యాస నర్సిరెడ్డి, పొడిచేడు జిట్ట సైదులు, ముశిపట్ల పైళ్ళ నర్సిరెడ్డి, దాచారం కర్నె జ్యోతి వీరేశం, సదర్శపురం వర్రె హరి ప్రసాద్, పనకబండ నకిరేకంటి సైదమ్మ రామ నర్సయ్య, రాగిబావి గంట పద్మ వెంకట్ రెడ్డి, అనాజిపురం బీసు వెంకటయ్య, పాటిమట్ల బండ రమాదేవి విజయ్ రెడ్డి లను ప్రకటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రుగౌడ్, నాయకులు అన్నెపు పద్మ, ముద్ధం జయశ్రీ, బయ్యాని రాజు,మందుల సురేష్, మెంట నగేష్, పి బిక్షం, నర్సింహ,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలదిన్నెలో విచిత్ర పోరు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు అధికార ప్రతిపక్షాలు అభ్యర్థి ఎంపికలో స్పష్టత కొరవడింది. ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ రావడంతో మిర్యాలగూడలో వ్యాపారిగా స్థిరపడిన గ్రామానికి చెందిన కొత్తపల్లి సైదులు ఎస్సీ రిజర్వు కావడం తో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఒప్పించి బరిలోకి దిగారు. స్వతహాగా స్థానికంగా ఉంటూ యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న.అదే సామాజిక వర్గానికి చెందిన కందుల మురళి కూడా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నామినేషన్‌దాఖలు చేశారు. ఇద్దరి అభ్యర్థులలో గ్రామ కాంగ్రెస్ నాయకత్వం రెండుగా చీలి ఇరు వురి వైపు మద్దతు ఇస్తుండగా మండల కాంగ్రెస్ సమన్వయ కమిటీ బుజ్జ గించిన వినలేదు. ఇద్దరు పోటీలో నిలిచారుఇద్దరూ ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆర్థికంగా స్థిర పడిన మాల సామా జిక వర్గానికి చెందిన నర్సింగ చిన్న సోములు మొదట కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని ఆశించినా హామీ దొరకకపోవడంతో బి ఆర్ ఎస్ , సిపిఎం నేతలనుసంప్రదించగా వారు అంగీకరించడంతో, వారితోపాటు శివాజీ యూత్, సిపిఐలు మద్దతు ప్రకటించగా బీఆర్ఎస్ తరపున బరిలో నిలి చారు. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడిగా నేరేడుచర్లలో నివాసం ఏర్పరచుకొన్న ఇంజమూరి వెంకటయ్య స్వతంత్ర అభ్యరిగా బరిలో నిలిచారు. అధికార పార్టీ రెండు వర్గాలుగా తిరు గుతూ , ప్రతిపక్ష పార్టీలు సైతం రెండుగా చీలి అభ్యర్థుల ప్రచారాలు చేస్తూ ఉన్న క్రమంలో గ్రామ ప్రజలు ఎవరిని ఆదరిస్తారో, ఏఅభ్యర్థిని అందలం ఎక్కిస్తారో వేచి చూడాలిమరి.

## పాశం సత్తిరెడ్డికి పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం లేదు



**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. సస్పెండ్ చేసిన విషయంపై వెంటనే గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వారు మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డికి పార్టీ నుండి సస్పెండ్ చేసే అర్హత లేదని పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటే సత్తిరెడ్డిని సస్పెండ్ చేయాలని అన్నారు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో లేనిపోని చిల్లర రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు మధ్య గొడవలు సృష్టిస్తూ ఆయన చేసే పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు కూడా సమర్థించరని స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారని అవతలి వ్యక్తిని నామినేషన్ చివరి సమయంలో ఆ వ్యక్తిని తీసుకువచ్చి నామినేషన్ వేయించిన సత్తిరెడ్డిని సస్పెండ్ చేయాలా పార్టీకోసం తన సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న మమ్మలను సస్పెండ్ చేయాలా అనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు మేము పార్టీ కోసమే పని చేసాం కానీ స్వార్థ రాజకీయాలు చిల్లర రాజకీయాలను చేయలేదని పార్టీ నుండి సస్పెండ్ చేస్తే పోటీ చేసిన 9 మంది వార్డు మెంబర్లను మాతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన 500 మందిని సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు మేము కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తాం ప్రచారం చేస్తాం సర్పంచ్ అభ్యర్థిగా గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కందుల శ్రీను జంగం శంకరయ్య సిరికొండ జాంగిర్ కంభంపాటి రమేష్ కందుల మహేష్ నోముల వెంకటేష్ నల్లమాస మల్లేష్ కొండం కృష్ణ మూర్తి బాలరాజు అశ్విన్ కుమార్ రమేష్ కాంగ్రెస్‌పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీతకార్మికుని మృతి



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్ల బావికి చెందిన గీతకార్మికుడు గనగాని ఐలెను (53) గురువారం సాయంత్రం గీతవృత్తిలో భాగంగా పుల్కరం బావి వద్ద తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలి



**త్రిపురారం, మేజర్ న్యూస్ః** త్రిపురారం మండలంలోని కంపసాగర్ గ్రామంలో కోమటిగూడెం గ్రామంలో 7వ,8వ వార్డు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండ భాస్కర్ కి మద్దతుగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి,అనుముల శ్రీనివాసరెడ్డి, సింగం సైదులు, పరంగి నాగరాజు, శ్రీనివాసు,మేకల శంకర్ గజ్జి శ్రీకాంత్, జొన్నలగడ్డ మౌనిక, గజ్జి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని దంతూరు గ్రామ బీఆర్ఎస్ బలపర్చిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్ అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో స్థానిక వార్డు మెంబర్లు, నాయ కులు, కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. గతంలో సర్పంచ్ గా, ఎంపీటీసీగా సేవలందించానని తెలిపారు. మరోసారి ఆశీర్వదించి తమకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## 13 న నవోదయ ప్రవేశ పరీక్ష

**మోత్కూర్, మేజర్ న్యూస్:**2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించే నవోదయ ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు గంట ముందుగా ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని తెలిపారు.

## గడపగడప ప్రచారం

**గుండాల, మేజర్ న్యూస్ః** పెద్దపడిశాల గ్రామంలోని గడప గడప ప్రచార కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రణమల్ల అనిత గ్రామా అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నాను అని ఆశీర్వదించి గెలపించండి. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచుతానన్నారు. మీ యొక్క అమూల్యమైన ఓటును ."ఉంగరం" గుర్తు పై వేసి గెలిపించాలన్నారు.

## గుండ్లోరిగూడెం సర్పంచ్‌గా జంగిలి సునీత ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం గుండ్లోరిగూడెం గ్రామ సర్పంచ్ గా గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జంగిలి సునీత తన సమీప ప్రత్యర్థులపై 21 ఓట్ల తో విజయం సాధించారు.సర్పంచ్ గా ఎన్నికైన ఆమె మాట్లాడుతూ నా భర్త గ్రామానికి చేస్తున్న సేవలను గుర్తించి విశ్వాసంతో ఓటుచేసిన గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మెజారిటీతో విజయం సాధించన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు ఫలితాలు ప్రకటించగానే బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి నా ధ్యేయం అన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాననీ హామీ ఇచ్చారు. తాగునీరు, కాలువలు, రహదారులు, విద్య, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రతీ రంగంలో పారదర్శకంగా పనిచేస్తాననీ అని తెలిపారు.గ్రామస్తులు మాట్లాడుతూ, సునీత సాంబయ్య నాయకత్వంలో గుండ్లోరిగూడెం మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**వలిగొండ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా గురువారం నర్సాపురం గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కావట్టి ధనలక్ష్మి లింగస్వామియాదవ్,ను ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు రైతు రుణమాఫీ, ఉచిత బస్సు సౌకర్యం ఉచిత విద్యుత్ రైతుబంధు అన్ని పథకాలు సకాలంలో అందరికి అందజేశామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల పాలనలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం దని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా పాలనలో ప్రకటించిన పథకాలు అంద జేశామన్నారు కావటి ధనలక్ష్మి లింగస్వామి యాదవ్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. అదేవిధంగా గతం లో మాజీ సర్పంచ్ కావటి మత్స్య గిరి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ



సర్పంచ్‌గా గెలిచి గ్రామానికి తనవంతుగా నిధులు తీసుకొచ్చి తన సొం త నిధు లు తో గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేశారని ప్రభుత్వం లేనప్పుడే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఆ కుటుం బం నుంచి వచ్చిన ధనలక్ష్మి కూడా గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తాదని అన్నారు.

## గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** గ్రామ సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పెద్దరావులపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ బలపరి చిన సర్పంచ్ అభ్యర్థి పూల శేఖర్ అన్నారు. గురువారం గ్రామంలో పలు వార్డు ల్లో వార్డు అభ్యర్థులు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు . గ్రామ ప్రజలు ఆలోచించి గ్రామ అభివృద్ధి కోసం,మార్పు కోసం ఒకసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తమను గెలిపించాలని కోరారు.

## ఓటుహక్కు వినియోగించుకున్నవెదిరె బ్రదర్స్



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి సోదరుడు వెదిరే విజేందర్ రెడ్డి గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి దిశగా మంచి నాయకులను ఎన్నుకోవడం అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

## కాశవారిగూడెం సర్పంచ్‌గా బొల్లం రమేష్ ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం నూతన గ్రామ పంచాయతీ కాశవారిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బొల్లం రమేష్ తన సమీప ప్రత్యర్థి బొల్లం వెంకన్న పై ఘన విజయం సాధించారు. . బొల్లం రమేష్ అ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే నా లక్ష్యం అన్నా రు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. స్వచ్ఛమైన పాలన, పారదర్శక విధానం, ప్రతి ఇంటికీ అభివృద్ధి చేరేలా కృషి చేస్తాను అని తెలిపారు.నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

వలిగొండ, మేజర్ న్యూస్ఃపట్టణ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ ఎస్ పట్టణ ముఖ్య నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ గంగాధరి రాములు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రత్నయ్య ,మాజీ మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ పోలేపాక బిక్షపతి, మండల ఎస్సీ సెల్ నాయకులు బల్లెపు కృష్ణ స్వామి, ఎల్లంకి పాండరి, పోలేపాక శ్రీశైలం, పోలెపాక కమలాకర్, పోలేపాక కొండల్, పోలేపాక గణేష్, పోలెపాక సందీప్, ఎల్లంకి పూజ, పోలేపాక వజ్రమ్మ, పోలేపాక పూజ, పోలెపాక దివ్య , సుమారు 20 మంది బిఆర్ఎస్ పార్టీ నీ వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులగం బండ తండాలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలి

### డబ్బు,బంగారం ఇచ్చి సర్పంచఏకగ్రీవం చేశారని ఆరోపణ

### ఆందోళన చేసిన గ్రామస్తులు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** మండలంలోని పులగం బండ తండా సర్పంచి ఏకగ్రీవ ఎన్నికలో మండలంలోని అధికార పార్టీకి చెందిన మండల స్థాయి కాంగ్రెస్ నాయకుడు రూ.10 లక్షల రూపాయలు, రెండు తులాల బంగారం ఇప్పించి పోటీలో ఉన్న సర్పంచి అభ్యర్థి లావుడియా సైదమ్మను పోటీ నుండి తప్పించాడని పులగంబండ తండా ప్రజల ఆరోపిస్తున్నారు. సర్పంచ్ ఏకగ్రీవని తాము ఒప్పుకోమని తండా వాసులు ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. డబ్బు ఇచ్చి సర్పంచి పదవిని కొనుక్కున్నారని వారు ఆరోపించారు. సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నికను రద్దుచేసి తిరిగి ఎన్నిక నిర్వహించాలన్నారు. స్వచ్ఛందంగా ఉపసంహరించుకోలేదని ఆరోపించారు. ఆందోళనలో పాల్గొన్న తండావాసులు విజయ, విజయమ్మ, శైలి, రజిత, పాల్గొన్న బుచ్చమ్మ, హాజీరా, బుజ్జమ్మ సైదమ్మ తదితరులు ఉన్నారు. పోటీ నుండి విరమించుకున్న లావుడియా సైదమ్మ తాను పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి నుండి డబ్బు తీసుకోలేదని స్వచ్ఛందంగా తప్పుకున్నానన్నారు. సర్పంచిగా ఏకగ్రీవమైన బాణోత్ మంగమ్మ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నారని, వారికి డబ్బు ఇవ్వలేదన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకటరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో మల్లోజు. అంజయ్య, మల్లోజు .. సువర్ణ,నరేష్,మల్లోజు. శంకరయ్య ,మల్లోజు.మంగమ్మ,మాధవాచారి, మల్లోజు. మహేంద్ర చారి, మాధవి ,మల్లోజు. సక్కుబాయి, మల్లోజు. లక్ష్మమ్మ , మమత , మల్లోజు.శ్రీను తదితరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు పుప్పాల. బాలయ్య ,మాచర్ల .శ్రీశైలం ,బోలగోని మల్లయ్య, ఉడుతల శ్రీను ,ఆకుల శ్రీను, వడ్డేపల్లి వెంకటయ్య ,పగడాల రమేష్, పగడాల వెంకట య్య, పగడాల లచ్చయ్య ,బూడిది శ్రీశైలం, ఉడతల జంగయ్య, పుప్పాల జంగ`య్య, మద్దెల వెంకటయ్య, మద్దెల యాదయ్య, పుప్పాల వెంకటయ్య, పగడాల వినోద్, బూడిది శ్రీకాంత్ ,పోలే. అబ్బి, ఉడతల. అబ్బి, ముచ్చర్ల .రఘు ఉన్నారు.

## పోలె చిన్న రామ్ కిషన్ మృతి పార్టీకి తీరని లోటు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలం వింజమూరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు పోలే.చిన్న రామ్ కిషన్ మృతి పార్టీకి తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం చిన్న రామ్ కిషన్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ కిషన్ మృతి బాధాకరం అని ఆయన అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకట్ రెడ్డి,బిల్య నాయక్,దండేటికార్. ప్రసాద్, అరెకంటి .జంగయ్య, దండేకర్ మోహన్,బాల్ సింగ్, అరెకంటి మురళి,చందర్, కల్యాణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలి



**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య దుపెల్లి గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బీసు వెంకటయ్య ను గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు అనంతరం ఐలయ్య మాట్లాడుతూ నాకు జోడుగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే ఎద్దుల బండి లాగా ముందుకు వెళ్లి నిధులు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు దు`ఎల్లి ఎర్ర కాలువ గ్రామాన్ని దత్తతగా తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం నా వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు కొత్త పెన్షన్లు మంజూరు చేయిస్తానని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీసు వెంకటయ్యను గ్రామ ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

# పెన్షనర్లు హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**కోదాడ, మేజర్ న్యూస్:** విశ్రాంత ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జాతీయ పెన్షనర్ల సంఘ సెక్రటరీ జనరల్ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆహ్వానం మేరకు గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 2025 మార్చి పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన పెన్షన్ రూల్స్ ను సవరిస్తూ పెన్షనర్ల పై పూర్తి అధికారం ప్రభుత్వాలు తీసుకునే విధంగా చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిని వ్యతిరేకిస్తూ జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కానీ రాష్ట్రంలో పెన్షనర్ల పరిస్థితి దీనంగా మారిందన్నారు. విశ్రాంత ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉచిత నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. 2024 మార్చి నుండి నేటి వరకు రిటైర్ అయిన ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. సభ్యులందరికీ సంక్షేమం సమస్యల పరిష్కారం కొరకు జాతీయ పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు.



ఈ సందర్భంగా కోదాడ యూనిట్ సంఘ సభ్యులు షాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, రాజేంద్ర బాబు, లింగన్న, ప్రభాకర్, పొట్ట జగన్మోహన్,జానయ్య, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, భ్రమరాంబా, శోభ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి.. అండగా ఉంటా



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ లో పంచాయితీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కేతావత్ అంబాలి రవీందర్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## రుద్రవెల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**బీబీనగర్,మేజర్,న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, రుద్రవెల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుర్వి సరళ మురళీధర్ రెడ్డి అన్నారు.గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలో భాగంగా గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాపర్తి రామకృష్ణతో కలిసి ఇంటింటి తిరుగుతూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఆశీర్వదించి ప్రజలు నన్ను గెలిస్తే గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేసే విధంగా కృషి చేస్తా అని అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే బీర్ల



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా ఓటు హక్కునువినియోగించుకున్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడలు



**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బాలురు, బాలికల కోసం బ్లాక్ స్థాయి క్రీడలను డిసెంబర్ 14 15వ తేదీలలో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో మేరా యువ భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య తెలిపారు. బాలుర విభాగంలో కబడ్డీ,షటిల్,100 మీటర్ల రన్నింగ్,బాలికల విభాగంలో తగ్గ ఆఫ్ వార్ (తాడు లాగడం), షటిల్, 100 మీటర్ల పరుగు పోటీలు జరగనున్నాయన్నారు. ఈ క్రీడల్లో విజయం సాధించిన వారికి మెడల్స్ ,మెరిట్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు.మరిన్ని ఇతర వివరాలకు 9848 38 79 64 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తా



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిసరి వెంకట్ రెడ్డి గురువారం 7వ వార్డులో ప్రచారం నిర్వహించారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వార్డులో సీసీ రోడ్లు గాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు గాని వీధిలైట్లు గాని ఏ సమస్యలున్న చేస్తానని అన్నారు. గౌను గుర్తుకు ఓటు వేసి 7వ వార్డు అభ్యర్థిగా గెలిపించాలని వార్డులో ఉన్న ఓటర్లను కోరారు.

## కత్తెర గుర్తుకు ఓటువేసి గెలిపించాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వేములకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం గురువారం గ్రామంలో ప్రచారం నిర్వహించి ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని ఆయన అన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ఒక్క సారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పెద్ద రావులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మోటే బాలకృష్ణ అన్నారు. గురువారము పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామంలో ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుమలిపెద్ది అంబరీష్ రెడ్డి, ఏనుగు కొండల్ రెడ్డి, పెద్ద బోయిన రామకృష్ణ, జడల అంజయ్య, ఎండి లైక్, పల్ల విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యుల అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల పిట్టలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి గురువారం రోజున గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా సంకల్పమని గ్రామంలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , యం పి రఘువీర్ రెడ్డి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. పిట్టలగూడెం గ్రామ 10 సంవత్సరాల నుండి అభివృద్ధి నోచుకోలేదని తెలిపారు. . కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరెడ్డి యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి లక్ష్మారెడ్డి, వార్డ్ మెంబర్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలి



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** అడవిదేవులపల్లి, దామరచర్ల మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే, రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం

**తిరుమలగిరి మేజర్ న్యూస్:**తిరుమలగిరి మండల వ్యాప్తంగా గెలిచిన అభ్యర్థులు సంబరాలు జరుపుకున్నారు. తిరుమలగిరి మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 4 గ్రామపంచాయతీలు సిద్ధి సముద్రం తండా ధరావత్ సుజాత రాజశేఖర్, మొండి చింత తండ లావుడ్య బాలాజీ, రాజా నాయక్ తండ బుక్య బిచ్చు,కోక్యా నాయక్ తండ గుగులోతు ప్రేమ్ ప్రసాద్ లు కాంగ్రెస్ పార్టీ నుండి ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 12 గ్రామ పంచాయతీల్లో వెలిశాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం మంజుల సతీష్, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థి మాడిశెట్టి వేదవ్యాని సోమయ్య పై 213 ఓట్లతో విజయం సాధించారు. బండ్లపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బర్ల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ గణేష్ పై 125 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గుండెపురి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్ము సోమయ్య 375 ఓట్లతో విజయం సాధించారు. మామిడాల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొడ్డు సైదులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజ్జి లింగన్న పై 235 ఓట్లతో విజయం సాధించారు. జలాల పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బెట్టెం జ్ఞానేశ్వరి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల శ్రీనివాస్ పై 465 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కోటియా నాయక్ తండలో కాంగ్రెస్ అభ్యర్థి రామోజీ విజయం సాధించారు. రాఘవపురం గ్రామపంచాయతీలో కాం గ్రెస్ అభ్యర్థి ధరావత్ చిరంజీవి, చింతలకుంట తండా గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ అభ్యర్థి జాట ోత్ రవి కాంగ్రెస్ అభ్యర్థి సోడా సోమనరసియ పై 19 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మర్రికుంట తండాలోఉత్కంఠగా సాగిన కౌంటింగ్‌లో ఒక్క ఓటుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు రోజా లక్ష్మణ్, ధరావత్ కల్పన సికిందర్ పై గెలుపొందారు. కన్నారెడ్డి కుంట తండాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లకావత్ భగవాన్ టిఆర్ఎస్ అభ్యర్థి లకావత్ శ్రీను నాయక్ పై106 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.తొండ గ్రామపంచాయతీలో తాటిపాము ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయ



పల్లి కిషన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఐల ఉపేందర్ పై 510ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తంగా తిరుమలగిరి మండలం వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీలోగ్రామపంచాయతీలు కాంగ్రెస్ గ్రామ పంచాయతీలు టిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలిచారు అభ్యర్థులు సర్పంచులు గా గెలవడంతో ఊరూరా సంబరాలు జరుపుకున్నారు.

## సింగారం సర్పంచ్‌గా కుంభం అండాలు ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు మండలం సింగారం గ్రామం సర్పంచ్ గా కుంభం అండాలు గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి ఉప్పు నూతల రమేష్ పై 135 ఓట్ల మెజార్టీ ఘన విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బారి ఎత్తున బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో సంబరాలు చేసుకున్నారు. నంతరం ఆమె మాట్లాడుతూ సింగారం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు.అనంతరంఉప సర్పంచ్ గా ఉప్పునూతల చిన్న వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఓటు వేసి గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :** తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మెహర్ నగర్ గ్రామం బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సిలివేరు లక్ష్మయ్య అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో వార్డు అభ్యర్థులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు.ఒక్కసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా గెలిపిస్తే జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని, గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు బాల నరసింహ ,రేవల్లి శ్రీనివాస్ , మహేష,వార్డుల అభ్యర్థులు పార్టీ శ్రేణులు ఉన్నారు.

## లప్ప నాయక్ తండా సర్పంచ్‌గా గాసిరాం నాయక్ విజయం




**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:**యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండా గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాసిరాం నాయక్ విజయం సాధించారు. ఆయన తన ప్రత్యర్థి పై 70 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి, సీట్లు పంపిణీ చేశారు. సర్పంచిగా గెలుపొందిన గాసిరాం నాయక్ తో కలిసి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## యాగమూర్తులకు వైభవంగా నిత్య పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరి పుణ్యక్షేత్రంలో గురువారం పంచనార సింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులను హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక, తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహా ముఖ మండపంలో అష్టోత్తరం, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జేసేందుకు శ్రీ సుదర్శన నా రసింహ హోమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడ వీధు లలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభూలను కొలుస్తూ ప్రత్యేకఆరాధన జరిపారు. దర్బారుసేవోత్సవంలో నిత్యఆదాయం వెల్లడించారు.

## నేడు విద్యుత్తు నిలిపివేత

త్రిపురారం, మేజర్ న్యూస్: శుక్రవారం నాడు 33/11కెవి త్రిపురారం సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11కెవి ముకుందాపురం ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని కంప సాగర్ మోడల్ స్కూల్ నందు 11కెవి లైన్ మరమ్మత్తుల పనులు ఉన్నందున మోడల్ స్కూల్, కేజీబివి స్కూల్, కృషి విజ్ఞాన కేంద్రం, ఎన్జీరంగా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలకు ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ ఏఈ బాలు ఒకప్రకటనతో తెలిపారు.

## ప్రచారం స్పీడ్ పెంచిన బిఆర్ఎస్ అభ్యర్థి



**అనంతగిరి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నల్ల భూపాల్ రెడ్డి ముమ్మరంగా ప్రచారంనిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు.గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. ప్రచారంలో యువత,గ్రామ పెద్దలు,ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ధనవంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డు తెగల రైతులకు కేవీకే ద్వారా ఉచితంగా పెరటి కోళ్లు పంపిణీ




**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గురువారం నాడు కేవీకే గడ్డిపల్లిలో ఐసిఏఆర్ అటారీ, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డు కులాల రైతులకు పెరటి కోళ్ళను (రాజశ్రీ) ఉచితంగా పంపిణీ చేసినట్టు కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రోగ్రాం కోఆర్డి నేటర్ డి. నరేష్ మాట్లాడుతూ షెడ్యూల్డు ఉప ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ఈ పెరటి కోళ్ళను అందిస్తున్నామని, నిరుపేద రైతులకు పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికముగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి మాట్లాడుతూ ఈ పెరటి కోళ్ళను పెంచుకోవడం ద్వారా కుటుంబ సభ్యులకు వారి రోజువారీ ఆహారంలో మాంసకృతులు లభించడమే పోషకాహార లోపాన్ని తగ్గించుకోవచ్చని, వీటి గ్రుడ్ల ఉత్పత్తి, మాంసపు ఉత్పత్తిని సాధించడంతో పాటు పోషకాహారాన్ని పొందవచ్చు మరియు వాటిని అమ్మడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. అలాగే సి. హెచ్. నరేష్ ఉద్యాన శాస్త్రవేత్త కోళ్ల పెంపకం ద్వారా మహిళలు, నిరుద్యోగులు వీటి ద్వారా పోషకాహారంతో పాటు ఉపాది పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో 50 మంది గోల్ తండా గ్రామము, మోతే మండలానికి చెందిన గ్రామ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ భూదాన్ పోచంపల్లి నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా ముస్కూరి నర్సింహాస్వామి, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వేణు, కోశాధికారిగా కర్నాటి నర్సింహ, ఉపాధ్యక్షునిగా బండారు లక్ష్మయ్య, రామిడి యాదిరెడ్డి, సహాయ ఎకార్యదర్శిగా దుద్యాల రామకృష్ణ, కోఆర్డినేటర్లుగా మంగళపల్లి రమేశ్, రామిడి నరేంద్రరెడ్డి, గంజి బాలరాజు, రచ్చ భాస్కర్, కూరపాటి స్వామి, ఏలే హరిశంకర్, సీత భాస్కర్, డైరెక్టర్లుగా కేసారం బాల్రెడ్డి, వనం మన్మోహన్, సంగెం నవీన్, కుడికాల రాంనర్సింహ, రామిడి వెంకట్రెడ్డి, రాపోలు శ్రీనివాస్, బొద్దుల పాండు, సిద్దగోని రాజమల్లేశ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్, దాచేపల్లి ప్రకాశ్, గోశిక కరుణాకర్, తిరందాస్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చిప్పలపల్లి సర్పంచిగా అంజిరెడ్డి విజయం



**నార్కట్ పల్లి,మేజర్ న్యూస్:**నార్కట్ పల్లి మండలం చిప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపర్చిన చిప్పలపల్లిఅభ్యర్థి బండ అంజిరెడ్డి 29 ఓట్ల మెజార్టీతో గెలిపించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, టపాకాయలు వెలిసి సంబరాలు చేసుకున్నారు